
పాలపిట్ట
ప్రపంచ జానపద కథలు
అనుసృజన
ఎ.ఎన్.జగన్నాథశర్మ

# పాలపిట్ట

## ప్రపంచ జానపద కథలు

అనుసృజన

ఎ.ఎన్. జగన్నాథ శర్మ

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజ్ఞానభవన్, బాంక్‌స్ట్రీట్

హైదరాబాద్ – 500 001

**PALAPITTA** *(World famous Folk Tales for Children's with Illustrations) by* **A.N.JAGANNADHA SARMA**

*ప్రచురణ నెం:*

*ప్రతులు :*

*ప్రథమ ముద్రణ :*

©

*టైటిల్ డిజైన్ :* **రమణజీవి**

*లోపలి బొమ్మలు :* **పినిశెట్టి**

*వెల :*

*ప్రతులకు :* **విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,**

4-4-435, విజ్ఞానభవన్,

ఆబిడ్స్, హైదరాబాద్ - 500 001 మరియు

సుల్తాన్ బజార్ - హైదరాబాద్, విజయవాడ,

విశాఖపట్నం, గుంటూరు, అనంతపురం, హన్మకొండ,

తిరుపతి, కాకినాడ, కరీంనగర్, ఒంగోలు, శ్రీకాకుళం

ముద్రణ :

**హెచ్చరిక :** ఈ పుస్తకంలో ఏ భాగాన్ని కూడా పూర్తిగాగానీ, కొంతగాని కాపీరైట్ హోల్డరు / ప్రచురణకర్తల నుండి ముందుగా రాతపూర్వకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా, కాపీరైట్ చట్టరీత్యా నేరం

# కృతజ్ఞతలు

ప్రపంచ జానపద కథలు అనుసృజన చేసి నవ్యవీక్లిలో ప్రచురించమని ప్రోత్సహించిన శ్రీ వేమూరి రాధాకృష్ణగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# అంకితం

మా మనవరాలు చిన్నారి గండ్లూరి లాహిరికి ముద్దులతో...



# ఇదీ వరస...


| | | |
|---|---|---|
| 1. సుకన్య స్వయంవరం | .... | 05 |
| 2. సూర్యచంద్రులు | .... | 09 |
| 3. తోలుబొమ్మలు | .... | 14 |
| 4. అనగా... అనగా... అనగనగా!! | .... | 20 |
| 5. సీతాకోకచిలుక | .... | 25 |
| 6. పాపం! పావురం | .... | 31 |
| 7. అమ్మ | .... | 38 |
| 8. అద్దం | .... | 44 |
| 9. జ్యోతిషం | .... | 49 |
| 10. హృదయం | .... | 56 |
| 11. అక్కా-తమ్ముడు | .... | 62 |
| 12. అందం | .... | 68 |
| 13. ఎలకమ్మ పెళ్లి | .... | 74 |
| 14. బంగారు చేప | .... | 81 |
| 15. వేణుగానం | .... | 87 |
| 16. సవతి తల్లి | .... | 93 |
| 17. కప్పల పెళ్లి | .... | 98 |
| 18. మంచుబొమ్మ | .... | 103 |
| 19. స్నేహం | .... | 107 |
| 20. కథకంచికి | .... | 112 |
| 21. రాజు – రాక్షసుడు | .... | 116 |
| 22. అందాల రాణి | .... | 121 |
| 23. ముద్దమందారం | .... | 125 |
| 24. మాట్లాడే చెట్టు | .... | 130 |
| 25. మదనుడు – మదాలస | .... | 135 |
| 26. కుందేలు | .... | 140 |
| 27. అత్యాశ | .... | 144 |

# సుకన్య స్వయంవరం

**అ**నగనగా ఓ రాజుగారు. అతనికి ఓ కూతురు. ఆమెపేరు సుకన్య. సుకన్యకి పెళ్ళీడు రాగానే తండ్రి ఆమెకు పెళ్ళి చేయాలనుకున్నాడు. స్వయంవరం ప్రకటించాడు. అందాల సుకన్యని పెళ్ళాడడానికి ముగ్గురు రాకుమారులు వచ్చారు. ఆ ముగ్గురూ మూడు రకాలుగా ఉన్నారు. ఒకడికేమో ఒంటి నిండా పొగరు. మరొకడికేమో మహా గర్వం. ఇంకొకడికేమో శుచీ, శుభ్రత లేవు. అసహ్యంగా ఉన్నాడు. ముగ్గురిలో ఏ ఒక్కరూ నచ్చలేదు సుకన్యకి. దాంతో తండ్రితో ''నాన్నా! ఈ ముగ్గురూ నాకు నచ్చలేదు. నాకు ఈ పెళ్ళి వద్దు'' అంది సుకన్య. అయితే స్వయంవరం అని చెప్పి, రాకుమారులను పిలిచి, ఇప్పుడు పెళ్ళీ గిళ్ళి లేదంటే మాట తప్పినట్టు అవుతుందనుకున్న రాజు, ఆ ముగ్గురు రాకుమారులతోనూ ఇలా చెప్పాడు. ''చూడండి రాకుమారులారా! మా సుకన్యను మీరు పెళ్ళాడాలని అనుకుంటే మీ దగ్గర ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకోదగిన వింత వస్తువు ఏదయినా ఉండాలి. ఉంటే చెప్పండి! చూపించండి! సుకన్యను ఇచ్చి పెళ్ళి చేస్తాను''



రాకుమారులు ముగ్గురి దగ్గరా వింత వస్తువులు ఏమీ లేవు. వస్తువులు లేవు కాబట్టి సుకన్యను వదులుకోవడం వారికి ఇష్టం లేదు. ఎలాగయినా రాజుగారు చెప్పినట్టు వింత వస్తువు సంపాదించి సుకన్యను సొంతం చేసుకోవాలని ఎవరికి వారు ఆశపడ్డారు. ఆ విషయాన్నే ముగ్గురూ రాజుగారికి చెప్పారు.

''ఓ ఏడాది సమయాన్ని మాకు మీరు ఇవ్వగలిగితే మేము ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకోదగిన వింత

వస్తువుల్ని సంపాదించుకుని వస్తాం. అప్పుడు ఆ వస్తువుల్లో ఏది గొప్పదని మీరు అనుకుంటే ఆ వస్తువు సంపాదించిన వ్యక్తికి సుకన్యను ఇచ్చి పెళ్ళి చెయ్యండి! అందుకు అంగీకరించండి''

సుకన్యకు ప్రస్తుతానికి గండం తప్పినట్టే అనుకుని రాకుమారుల అభ్యర్థనను రాజుగారు అంగీకరించారు. వింత వస్తువులను సంపాదించడానికి రాకుమారులు బయలుదేరారు. మూడు దారుల కూడలి దగ్గరగా వచ్చారు.

''ఎవరి దారి వారిదిగా ముగ్గురం మూడు దారులుగా చీలిపోదాం. వింత వస్తువులను సంపాదించుకుని వచ్చి సంవత్సరం తర్వాత ఇక్కడే కలుసుకుందాం'' అనుకున్నారు. అనుకున్నదే ఆలస్యం రాకుమారులు ముగ్గురూ మూడు దారులుగా చీలిపోయారు. సంవత్సరం గడిచింది. ముందుగా అనుకున్నట్టుగానే రాకుమారులు ముగ్గురూ కలిశారు. ఎవరెవరు ఏయే వింత వస్తువులను సంపాదించిందీ ఒకరికొకరు చెప్పుకున్నారు.

'' నేనో అద్భుతమయిన అద్దాన్ని సంపాదించాను. దాని పేరు ప్రియదర్శిని. అందులోకి చూస్తే మనకి ప్రియమయినదేదో మనకు కనిపిస్తుంది'' చెప్పాడు ఓ రాకుమారుడు.

''నేను ఇదిగో! ఈ చాపను సంపాదించాను. ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళాలన్నా ఈ చాప మీద కూర్చుంటే చాలు! అనుకున్న చోటుకి ఆకాశ మార్గంలో క్షణాల్లో చేరుకుంటారు'' చెప్పాడు రెండో రాకుమారుడు.

''నేను ఈ చూర్ణాన్ని సంపాదించాను. ఈ చూర్ణంతో ఎలాంటి జబ్బునయినా ఇట్టే పోగొట్టవచ్చు. ప్రేమగా ఈ చూర్ణాన్ని రాస్తే ముసలివాళ్ళు పడుచువాళ్ళుగా మారి పోతారు'' చెప్పాడు మూడో రాకుమారుడు.

''పదండి! వెళ్ళి రాజుగారిని కలుద్దాం. సంపాదించిన వింత వస్తువులను చూపించి సుకన్యని అడుగుదాం'' అనుకున్నారు.

''ముందు సుకన్య ఎలా ఉన్నదీ చూద్దాం'' అనుకుని అద్దంలోకి–ప్రియదర్శినిలోకి చూశారు. అంతఃపురంలో సుకన్య జబ్బుపడి కనిపించింది. మూసిన కన్ను తెరవలేని స్థితిలో ఉందామె. సుకన్య పరిస్థితి చూసి, ముగ్గురు రాకుమారులూ బాధపడ్డారు.

''సుకన్యని రక్షించుకోవాలి! పదండి'' అనుకున్నారు. చాప మీద కూర్చుని, ఆకాశ మార్గాన ఎగిరి, క్షణాల్లో అంతఃపురానికి చేరుకున్నారు. వచ్చిన రాకుమారులను చూసి రాజుగారితో పాటు అంతఃపురంలోని వారందరూ ఆశ్చర్యపోయారు. వారంతా అలా ఆశ్చర్యంలో ఉంటుండగానే తను తీసుకొచ్చిన చూర్ణాన్ని సుకన్యకి రాశాడు రాకుమారుడు. చూర్ణం రాయడమే తడవు సుకన్య కళ్ళు తెరిచింది. ఆమెకు చేసిన జబ్బు పూర్తిగా తగ్గిపోయింది. రాజుగారు ఆ వింతకు మరింతగా ఆశ్చర్యపోయారు. ఆనందించారు కూడా.

''సుకన్య జబ్బుపడిందని మీరు ఎలా తెలుసుకున్నారు. ఇక్కడికి ఎలా వచ్చారు. ఈ చూర్ణం రాస్తే జబ్బు తగ్గిపోవడం ఏమిటి? ఇదంతా ఏమిటి'' అడిగారు రాజుగారు.

''ఈ అద్దాన్ని ప్రియదర్శిని అంటారు మహారాజా! ఇందులో మనకి ప్రియమయినది కనిపిస్తుంది. అలా ఇందులో సుకన్యని చూసి, ఆమె జబ్బు పడిందని తెలుసుకున్నాం. ఇది వింత చాప మహారాజా! ఈ చాప మీద ఆకాశ మార్గాన ఎగిరి క్షణాల్లో ఇక్కడికి చేరుకున్నాం. చూర్ణం సంగతి మీరు కళ్ళారా చూశారు'' అని చెప్పి–



''మీరు చెప్పినట్టుగానే మేము ముగ్గురం ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకోదగిన మూడు వింత వస్తువులను సంపాదించాం. మూడింటి గురించి మీకు చెప్పాం. కావాలంటే పరీక్షించుకోండి. పరీక్షించుకున్న తర్వాత మీకు ఏ వస్తువు నచ్చిందో ఆ వస్తువును సంపాదించిన వ్యక్తికి సుకన్యను ఇచ్చి పెళ్ళి చెయ్యండి'' అని అడిగారు రాకుమారులు.

ముగ్గురు రాకుమారులూ గొప్పవారే! మూడు వస్తువులూ గొప్పవే! సుకన్యను ఎవరికి ఇచ్చి పెళ్ళి చెయ్యాలి? తేల్చుకోలేకపోయారు రాజుగారు. ఎవరిని పెళ్ళి చేసుకోవాలన్నది సుకన్యకు కూడా అంతుచిక్కలేదు.

''సుకన్య పెళ్ళి గురించి రేపు ప్రశాంతంగా అలోచిద్దాం! ఈ రోజుకి వదిలేయండి'' అన్నారు రాజుగారు. రాకుమారులు 'సరే' అన్నారు. వెళ్ళిపోయారు. ఆ రాత్రి అంతఃపురానికి మంత్రిని పిలిపించి సుకన్య పెళ్ళి-రాకుమారుల విషయమ్మై అతని అభిప్రాయాన్ని చెప్పమన్నారు రాజుగారు.

''మహారాజా! ఈ విషయమ్మై నేను కూడా ఏమీ చెప్పలేను. మీరు మన్నిస్తే మీకో సంగతి విన్నవిస్తాను''

''విన్నవించండి'' అన్నారు రాజుగారు.

''ఇలాంటి విషయాలను ఇట్టే తేల్చి చెప్పగల నేర్పరి-ఓ ముదుసలి మన రాజ్యంలోనే ఓ అనాథాశ్రమంలో ఉన్నాడు. ఆ ముదుసలిని మీరు రేపు ఆస్థానానికి రప్పిస్తే ఆయన నిర్ణయాన్ని మనం తెలుసుకోవచ్చు! ఆ ముదుసలి నిర్ణయం మన రాజ్యాన్నే కాదు, రాకుమారి సుకన్య జీవితాన్ని కూడా సౌభాగ్యవంతం చేయగలదని నా నమ్మకం'' అన్నాడు మంత్రి.

''ఆ ముదుసలి తీర్పులు మన ప్రజానీకం అంగీకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి''అని ఇంకా చెప్పాడు. మంత్రి మాటలు చెవిన పెట్టుకున్న రాజుగారు ''సరే! ఆ ముదుసలిని పిలిపించండి'' అన్నాడు. మర్నాడు రాజుగారి ఆస్థానానికి ముదుసలి వచ్చాడు. అప్పటికే అక్కడ ముగ్గురు రాకుమారులూ వారి వారి వింత వస్తువులతో ఉన్నారు. పుర ప్రముఖులు, మంత్రులు, సామంతులతో ఆస్థానం నిండుగా ఉంది. ముదుసలి ఏం చెబుతాడోనని సుకన్య, రాజుగారు ఉత్కంఠగా ఉన్నారు.

''నా తీర్పు కోసం మీరంతా వేచి చూస్తున్నారని తెలుసు! తీర్పు చెబుతాను. అది చెప్పడానికి ముందు రాజుగారు నన్ను ఈ రకంగా గౌరవించడం నాకు చాలా ఆనందంగా ఉంది. అందుకు రాజుగారికి

కృతజ్ఞతలు''అన్నాడు ముదుసలి. తర్వాత–

''రాజుగారు స్వయంవరం ప్రకటించడం బాగుంది. రాకుమారులు ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకోదగిన వింత వస్తువులు తేవడం ఇంకా బాగుంది. అయితే బాగోలేనిది ఒకటే! రాకుమార్తె సుకన్య కూడా మనిషేనని, ఆమెకూ ఇష్టాయిష్టాలూ, అభిప్రాయాలు, అభిరుచులూ ఉంటాయని తెలుసుకోకపోవడం'' అన్నాడు ముదుసలి. కోపంగా చూస్తోన్న రాజుగారితో–

''క్షమించాలి'' అని –

''స్త్రీ ఇష్టాయిష్టాలను కూడా మనం గౌరవించాలి! గౌరవించిననాడే రాజ్యం బాగుంటుంది. రాజుగారు ఏర్పాటు చేసిన స్వయంవరం, రాకుమారుల వింత వస్తువులూ ఇక్కడ ముఖ్యం కాదు! రాకుమార్తె అభిప్రాయం ముఖ్యం. ఆమె ఇష్టం ముఖ్యం. తనకి ఎవరు ఇష్టమో ముందు రాకుమార్తె అభిప్రాయాన్ని కనుక్కోండి'' అన్నాడు ముదుసలి. ఆ మాటలు సుకన్యకు చాలా నచ్చాయి. నచ్చడంతో రాకుమారులతో సుకన్య ఇలా అంది.

''మీ ముగ్గురూ నా కోసం చాలా కష్టపడ్డారు. నా ప్రాణం కూడా కాపాడారు. అందుకు మీకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అయితే నన్ను మీరు కావాలనుకున్నారే కానీ, నేను మిమ్మల్ని కావాలనుకున్నదీ, లేనిదీ మీరు ఆలోచించలేదు. స్వయంవరం పేరుతో నా తండ్రి కూడా నన్నుగానీ, మిమ్మల్నిగాని ఆలోచించుకోనివ్వలేదు. ఇప్పుడు ఈ ముదుసలి నన్ను మనిషిగా గుర్తించి నాకూ ఆలోచనలు ఉంటాయని చెప్పి ఆలోచింపచేశాడు. అందుకు ఆనందంగా ఈ ముదుసలినే నేను పెళ్ళి చేసుకోబోతున్నాను''

సుకన్య మాటలకి ముదుసలి, రాజుగారితో పాటుగా రాకుమారులు, మంత్రులు, సామంతులు, పుర ప్రముఖులు అంతా ఆశ్చర్యపోయారు. వారంతా అలా ఆశ్చర్యంలో ఉంటూండగానే సుకన్య రాకుమారుని దగ్గర ఉన్న చూర్ణాన్ని అందుకుని ప్రేమగా ముదుసలికి రాసింది. చూర్ణం మహిమతో అంతా చూస్తుండగానే ముదుసలి అందమయిన యువకుడిగా మారిపోయాడు. ఆ యువకుణ్ణి పెళ్ళాడింది సుకన్య. చకచకా జరిగిన ఈ సంఘటనలకు ముందు కాస్తంతగా కోపం తెచ్చుకున్నా, తర్వాత సుకన్య చక్కని నిర్ణయం తీసుకున్నదని ఆస్థానంలో అంతా అనుకున్నారు. మంగళ వాద్యాలు మోగాయి.

# సూర్యచంద్రులు

**చా**లా ఏళ్ళ క్రితం మా ఊరు పచ్చ పచ్చగా చల్లచల్లగా ఉండేది. ఎండ, వాన, గాలి మా ఊరికే సొంతం అనిపించేవి. పొద్దున పొద్దునే సూర్యుడు వచ్చేవాడు. బాగా ఎండ కాసేది. చీకటి పడితే చాలు! చంద్రుడు వచ్చేవాడు. రాత్రంతా వెన్నెలే వెన్నెల! పంటలకి ఏ తెగులూ సోకేది కాదు. నీటి ఎద్దడి అంటే ఏమిటో అసలు తెలిసేది కాదు. ప్రతి ఇంట్లోను నవ్వులే! ఊరంతా పువ్వులే! అంతా హాయి హాయిగా ఉండే వాళ్ళం. అలాంటి రోజుల్లో... ఓ రోజు... పాటలు పాడుకుంటూ పొద్దున పూట సరదా సరదాగా ఎవరి పని వారు చేసుకుంటూ ఉన్నప్పుడు 'బూం'అని పెద్దగా ఓ శబ్దం వినిపించింది. ఆ శబ్దంతో పాటు భూమి కూడా కంపించింది. అంతే! చీకటి కమ్మేసింది. చూస్తే ఆకాశంలో సూర్యుడు లేడు. ఏమయిపోయాడో తెలీదు. పట్టపగలు సూర్యుడు కనిపించకుండా పోయేసరికి, ఊరు ఊరంతా చీకటి అలుముకునేసరికి ఎవరికీ ఏమీ పాలుపోలేదు. కాస్సేపటికి చేస్తోన్న పనులు ఆపి, ఒకర్నొకరు పట్టుకుని జాగ్రత్తగా ఇళ్ళకి చేరుకున్నాం. ఆ రాత్రి చంద్రుడు వచ్చాడు. వెన్నెల వచ్చింది. ఆ వెన్నెల్లో పొద్దున ఆపేసిన పనులు ప్రారంభించాం. ఉన్న ట్టుండి మళ్ళీ పొద్దునలాగానే 'బూం' అంటూ శబ్దం వినిపించింది. ఆ శబ్దంతో పాటు భూమి కంపించి, కొన్ని ఇళ్ళు కూలిపోయాయి. చీకటి కమ్మేసింది. వెన్నెల పోయింది. చూస్తుండగానే చంద్రుడు కూడా మాయ మయిపోయాడు. ఏమిటి ఇదంతా? ఎందుకు ఇలా జరుగుతోంది? ఎవరికీ అంతు చిక్కలేదు. బాగా భయ పడిపోయాం. ఏడుస్తూ కూర్చున్నాం. ఆ రోజు నుంచి సూర్యుడూ, చంద్రుడు మా ఊళ్ళో మరి లేరు. మా ఊళ్ళోనే కాదు, మొత్తం ప్రపంచానికే లేకుండా పోయారు. ఎక్కడ చూస్తే అక్కడ చీకటే! పైరు పెరగడం మానుకుంది. పువ్వు నవ్వడం మానుకుంది. నీటిలో చేప లేదు. జంతువులకే కాదు, మనుషుల్లోనూ జీవకళ లేదు. అన్నిటా అంతటా ప్రేతకళ ఉట్టిపడుతోంది. తట్టుకోలేకపోయాం.

''సూర్యుడు లేకుండా, సూర్యకాంతి లేకుండా బతకడం కష్టం! ఏదీ ఎదగదు! ఏదీ దొరకదు'' అంతా అనుకున్నాం.

– ఇది జరగడానికి ముందు... ఓ ఆర్నెల్ల క్రితం మా ఊళ్ళో బంగారమ్మకి, కొండయ్యకీ పెళ్ళయింది. కొండయ్యకి అయిదెకరాల పొలం ఉంది. అందులో వరి పెరుగుతోంది. సూర్యచంద్రులిద్దరూ ఇప్పుడు లేక పోవడం, వాన, తగిన వాతావరణం కూడా లేకపోవడంతో పంట ఎండిపోసాగింది. అది గమనించి, కొండ య్యతో–

''సూర్యుడు లేకపోతే బతకడం కష్టం మావా! పంటలు పండవు. పంటలు లేకపోతే తిండి గింజలు దొర కవు. తిండి లేకపోతే ఊళ్ళో జనం చచ్చిపోతారు'' అంది బంగారమ్మ.

''దీనికి ఏదో ఒకటి మనం ఆలోచించాలి'' అంది మళ్ళీ.

''అదే ఆలోచిస్తున్నాను. నాకు తెలిసి, సూర్యచంద్రులిద్దరూ ఏదో లోయలో పడిపోయి ఉంటారు. వెతికి వాళ్ళని మనం పైకి తీసుకురావాలి. తీసుకొద్దాం పద'' అంటూ బయల్దేరాడు కొండయ్య. అతన్ని అనుసరించింది బంగారమ్మ. ఇద్దరూ చెరో లాంతరు పట్టుకుని, చీమలు దూరని చిట్టడవుల్లోకి ప్రయాణించారు. కాకులు దూరని కారడవుల్లోకి దూరారు. కొండలు ఎక్కారు. నదులు దాటారు. అయినా ఫలితం లేకపోయింది. ఎంత వెతికినా వాళ్ళకి సూర్యచంద్రులు కనిపించలేదు. అంతటా చీకటే చీకటి!

ఓ ఎత్తయిన కొండ మీదకి కొండయ్య, బంగారమ్మ చేరుకున్నారు. అక్కణ్ణించి కిందకి చూశాడు కొండయ్య. దూరంగా మిణుకు మిణుకుమంటూ వెలుగు కనిపించింది. దాంతో ఆత్రంగా–

''బంగారమ్మా! అదుగో! అటు చూడు! అక్కడ మిణుకు మిణుకులాడుతూ వెలుగు కనిపిస్తోందా'' అడిగాడు.

''కనిపిస్తోంది'' చెప్పింది బంగారమ్మ.

''ఆ వెలుగే సూర్యచంద్రులు! అనుమానం లేదు! పద''అని పరుగందుకున్నాడు కొండయ్య. బంగారమ్మ కూడా పరుగెత్తింది. దగ్గరకి వస్తోన్న కొద్దీ వెలుగు రెండుగా చీలి కనిపించడం, పెద్దగా కనిపించడంతో–

''నేను చెప్పలేదూ! ఆ వెలుగులు సూర్యచంద్రులే'' అరిచాడు కొండయ్య. ఇద్దరూ ఆ వెలుగుల దగ్గరగా చేరుకున్నారు. చూస్తే అక్కడ వాతావరణం ఊహించని విధంగా ఉంది. అదో పెద్ద సరస్సు. ఆ సరస్సులో రెండు పెద్ద తిమింగలాలు ఉన్నాయి. ఆ తిమింగలాలు రెండూ సూర్యచంద్రుల్ని బంతుల్లా ఎగరేసి ఆడుకుంటున్నాయి.

'ఆనాడు సూర్యచంద్రులు మాయమవడానికి కారణం ఇదన్న మాట! ఈ తిమింగలాలు రెండూ సరదాగా ఆడుకుందికి సూర్యచంద్రుల్ని లాక్కున్నాయి' అనుకున్నారు కొండయ్య, బంగారమ్మ. సూర్యచంద్రులతో ఆడుకుంటున్న తిమింగలాలను చూస్తోంటే వాళ్ళకి మతిపోయింది. ఏం చెయ్యాలో, ఏం చేస్తే సూర్యచంద్రుల్ని తిమింగలాల నుండి దక్కించుకోవచ్చో ఇద్దరికీ అంతు చిక్కలేదు. అంతలో వాళ్ళు నిలుచున్న చోటుకి అటుగా పొగ లేస్తూ కనిపించింది. 'పొగ వస్తోంది అంటే...' అనుమానంగా అటుగా నడిచారు కొండయ్య, బంగారమ్మ. పొగ ఓ గుహలోంచి వస్తోంది. ఇద్దరూ ఆ గుహలోకి ప్రవేశించారు. గుహంతా తడి తడిగా బురద బురదగా ఉంది. బాగా చీకటిగా కూడా ఉంది. మెల్లగా జాగ్రత్తగా నడిచి నడిచి, కళ్ళు విప్పార్చుకుని చూస్తే, ఓ మూల వంట చేస్తూ ఓ ముదుసలి కనిపించింది. ఆమె నడుము వొంగిపోయి ఉంది. ఆమె జుత్తు పండిపోయి ఉంది.

''ఎవరమ్మా మీరు? ఈ గుహలో మీరెందుకు ఉన్నారు?'' కొండయ్య అడిగిన మాటకి, ముదుసలి ఇటు తిరిగి కొండయ్య, బంగారమ్మలను చూసి ఆశ్చర్యపోయింది.

''ఇంతకీ మీరెవరు? మీరెందుకు ఇక్కడికి వచ్చారు?'' అడిగింది ముదుసలి.

''నేను మనుషుల్ని చూసి చాలా రోజులైంది'' అంది బాధగా.

''నా చిన్నప్పుడు నేను సముద్రంలో స్నానం చేస్తోంటే ఆ తిమింగలాలు పట్టుకుని నన్ను ఇక్కడికి తీసు



కొచ్చాయి. ఈ వయసులో
కూడా నన్ను వదిలిపెట్టడం
లేదు! వంట! వంట చెయ్య
మనే ఎప్పుడూ గోల'' అంది
ముదుసలి. ఆమె కథ తెలుసు
కున్న కొండయ్య, బంగారమ్మలు తాము
అక్కడికి ఎందుకొచ్చిందీ, ఎలా వచ్చిందీ అంతా
చెప్పుకొచ్చారు. వాళ్ళ మాటలన్నీ విన్న తర్వాత–

''ఆ బ్రహ్మ తిమింగలాలు చాలా బలమైనవి! వాటి నుంచి మీరు సూర్య చంద్రుల్ని రక్షించలేరు'' అంది ముదుసలి.

''ఏదేమయినా మాకు సూర్యచంద్రులు కావాలి'' గట్టిగా పట్టుబట్టారు కొండయ్యా, బంగారమ్మ. దాంతో–

''అయితే మీరో పని చెయ్యాలి! ముందు మీరు ఏ కొండెక్కి మిణుకు మిణుకుమంటూ ఇక్కడి సూర్య చంద్రుల్ని చూశారో, ఆ కొండ తవ్వితే దాని కింద బంగారు గొడ్డలి, బంగారు కత్తెర దొరుకుతాయి. వాటిని గాని మీరు తెచ్చి తిమింగలాల మీద విసిరితే తిమింగలాలు చచ్చిపోతాయి'' అంది ముదుసలి

''సరే మరి! బంగారు గొడ్డలి, బంగారు కత్తెర సాధించుకుని వస్తాం! నిన్ను కూడా రక్షిస్తాం'' అని కొండయ్య, బంగారమ్మ అక్కణ్ణించి బయటపడ్డారు. కొండ దగ్గరికి వచ్చారు. కొండని తవ్వడం ప్రారంభించారు. కొన్ని రోజులు వాళ్ళు అలా తవ్వగా తవ్వగా ఓ రోజు ఆ తవ్వకం లోంచి బంగారు గొడ్డలి, బంగారు కత్తెర బయటపడ్డాయి. వాటిని ఆనందంగా అందుకున్నారు కొండయ్య, బంగారమ్మ. అందు కుని, తిమింగలాలు ఉన్న సరస్సు దగ్గరగా పరుగెత్తుకుని వచ్చారు. సూర్య చంద్రులతో ఆడుకుంటోన్న తిమింగ లాలను కసిదీరా చూశారు. ముందుగా కొండయ్య, తన చేతి



లోని గొడ్డలిని ఓ తిమింగలం మీదికి విసిరాడు. ఆ గొడ్డలి దెబ్బకి తిమింగలం రెండు ముక్కలయింది. రక్తం చివ్వున అంతెత్తున లేచింది. చచ్చిపోయిందది. ఇప్పుడు కొండమ్మ తన దగ్గరున్న బంగారు కత్తెరను కసిదీరా ఇంకో తిమింగలం మీదికి విసిరింది. ఆ కత్తెర తిమింగలాన్ని ముక్కలు ముక్కలు చేసి, చంపేసింది. సరస్సంతా రక్తసిక్తం అయిపోయింది. ఆ సరస్సులో సూర్య చంద్రులు తేలుతూ కనిపించారు. ఆలస్యం చెయ్యలేదు కొండయ్య, బంగారమ్మ. వెళ్ళి వాటిని అందుకున్నారు. తర్వాత ముదుసలిని కూడా రక్షించారు.

సూర్య చంద్రులిద్దరూ ఇప్పుడు కొండయ్యా, బంగారమ్మల చేతుల్లో ఉన్నారు. వారిని ఆకాశంలో ఉంచాలి! ఉంచాలంటే ఎలా అన్నది ఇద్దరికీ తెలియడం లేదు. ఏం చెయ్యాలేం చెయ్యాలని తెగ ఆలోచనలో పడ్డారు. అప్పుడు ముదుసలి అందికదా–

''నాకు తెలిసి ఈ సూర్య చంద్రుల్ని ఆకాశంలో ఉంచాలంటే మీరిలా మామూలు మనుషులుగా ఉంటే సరిపోదు. మీరు చాలా పొడగరులు కావాలి. అలాగే మంచి బలవంతులు కూడా కావాలి. మానవాతీతులు కావాలీ. కావాలి అంటే చనిపోయిన తిమింగలాల కడుపున వెన్నముద్ద పరిమాణంలో రెండు మంచి ముత్యాలు ఉన్నాయి. వాటిని మీరు ధరించాలి. ధరించిన తర్వాత మీరు మహా బలవంతులై సూర్య చంద్రుల్ని బలంగా ఆకాశంలోకి విసరగలిగితే అవి ఆకాశంలో నిలిచి ఉంటాయి''

ముదుసలి చెప్పినదే తడవు మంచి ముత్యాల కోసం కొండయ్య సరస్సులోకి దూకాడు. అట్టడుగుకు చేరి మంచి ముత్యాల కోసం వెదికాడు. ముత్యాలు దొరికాయి. ఆ రెంటితో సరస్సు నుంచి బైటికి వచ్చి ఒకటి బంగారమ్మకి ఇచ్చి, ఆమె చేత దానిని ధరింపజేసి, రెండోది తను ధరించాడు కొండయ్య. ముత్యాలను ధరించిన మరుక్షణం కొండయ్య, బంగారమ్మ ఊహకి అందని విధంగా మానవాతీతంగా, త్రివిక్రమంగా ఎదిగిపోయారు. బాగా బలవంతులు కూడా అయిపోయారు. తన చేతిలోని సూర్యుణ్ణి ముందుగా ఆకాశంలోకి బలంగా విసిరాడు కొండయ్య. సూర్యుడు ఆకాశాన్ని అందుకోలేదు. ఆకాశం ఇంకా అంతెత్తున ఉండగానే కిందికి జారిపడిపోయాడు. విసిరిన బలం చాలలేదనుకుని ఈసారి మళ్ళీ ప్రయత్నించాడు కొండయ్య. సూర్యుణ్ణి ఇది వరకటి కంటే గట్టిగా బలంగా ఆకాశంలోకి విసిరాడు. అయినా సూర్యుడు ఆకాశాన్ని అందుకోలేకపోయాడు. తన చేతిలోని చంద్రుణ్ణి విసిరి చూసింది బంగారమ్మ. చంద్రుడు కూడా సూర్యుడిలాగే ఆకాశాన్ని అందుకోలేక కిందికి జారిపడ్డాడు. అప్పుడు కొండయ్య, బంగారమ్మ కాళ్ళ కింద చాలా చిన్నదిగా చీమ పరిమాణంలో ఉన్న ముదుసలి–

''అలా విసిరి లాభం లేదు! మీరో పని చెయ్యండి! అదిగో మీకంటే ఎత్తుగా ఉన్న ఆ రెండు చెట్లు ఎక్కి, అప్పుడు విసరండి! ఇక అప్పుడు తప్పదు! సూర్య చంద్రులు ఆకాశాన్నంటి ఉంటారు'' అంది. ముదుసలి చెప్పినట్టుగానే కొండయ్య, బంగారమ్మ సరస్సు ఒడ్డున ఉన్న ఎత్తయిన చెట్లని వంచి, వాటి మీదకి చాలా కష్టపడి ఎక్కి, బలంగా సూర్య చంద్రుల్ని ఆకాశంలోకి విసిరారు. సూర్య చంద్రులు ఆకాశాన్నంటాయి. ఆకాశం వాటిని గట్టిగా పట్టుకుంది. దాంతో అవి కిందపడకుండా అక్కడ ఉండిపోయాయి. ఉండిపోయి, ఎప్పటిలాగానే ఉదయిస్తూ, అస్తమిస్తు ఎండనీ, వెన్నెలని కురిపించసాగాయి. ప్రపంచానికి వెలుగులు రావడంతో పువ్వులు విరిశాయి. వానలు కురిశాయి. నవ్వులు పూచాయి. ప్రజలంతా హాయి హాయిగా జీవించసాగారు. అయినా చనిపోయిన తిమింగలాలు ఎప్పుడయినా బతికి వచ్చి మళ్ళీ సూర్యచంద్రుల్ని లాక్కు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=154**